802) శ్రీ

ప|| ఓ పవనాత్మజ ఓ ఘనుడా బాపు బాపనగా పరగితిగా ||

చ|| ఓ హనుమంతుడ ఉదయాచల నిర్వాహక నిజ సర్వ ప్రబల |
దేహము మోచిన తెగువకు నిటువలే సాహసమిటువలె జాటితిగా ||

చ|| వో రవిగ్రహణ వో దనుజాంతక | మారులేక మతిమలసితిగా |
దారుణపు వినతాతనయాదులు | గారవింప నిటు గలిగితిగా ||

చ|| ఓ దశముఖ హరవోవేంకటపతి పాద సరోరుహ పాలకుడా |
ఈ దేహముతో నిన్నిలోకములు నీ దేహమెక్క నిలిచితిగా ||